TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 309 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.04.06.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ప్రపంచానికే గేట్‌వే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రైజింగ్–2047కు సారధులు రైతులు, రైతు కూలీలేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ సంకల్పం, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. 18 మంది పోలీసులకు, వారి కుటుంబాలకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ అమరులను స్మరించుకు న్నారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్ష?లు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అధినేత సోనియాగాం ధీకి ధన్యవాదాలు తెలిపారు. నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు.

సాగునీటి రంగానికి ప్రాధాన్యత

ప్రాణహిత -- చేవేళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నామనీ, తుమ్మిడిహట్టి బ్యారేజీ కోసం మహారాష్ట్ర సీఎంకు పలు లేఖలు రాశామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు మొదలుపెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వాటా కోసం లౌక్యంతో కొట్లాడతామన్నారు.

ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్ష?త్రాలుగా మారాయని సీఎం అన్నారు. ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు వాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారనీ, ఆ డబ్బులు ఆ కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం దోహదపడ్డాయని తెలిపారు. 42.90 లక్షల కుటుంబాలకు రూ.500 రూపాయలకే సిలిండర్లు, 53.09 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 3 కోట్ల 38 వేల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.

టార్గెట్ 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

రూ.22, 500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామనీ, కేవలం 13 నెలల కాలంలోనే లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 17 నాటికి రెండు లక్ష?ల ఇండ్లు పూర్తిచేస్తామని హామీనిచ్చారు. ?

గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు

రాష్ట్రంలోని నాలుగు లక్ష?ల మంది గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ చట్టం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. 73 రంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను నోటిఫై చేశామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో కె.కేశవరావు, కోదండరాం నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీ వేశామనీ, నివేదిక రాగానే వారందరినీ సముచిత రీతిలో సత్కరించి వారికి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే కేంద్ర చేపడుతున్న జన గణనకు రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు.

ఉద్యోగులకు రూ. కోటి బీమా పథకం

తమ ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు వేస్తున్నదని సీఎం గర్వంగా చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల కోసం ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ఉద్యోగులకు కోటి రూపాయలతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు స్వీకరించకుండా వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం, పర్యవేక్షణకు చట్టం తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులను అందులో చేర్చామని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం విషయంలో పట్టుదలగా ఉన్నామన్నారు. గద్దరన్న పేరుతో సినీ అవార్డులు ఇస్తున్నామని సీఎం చెప్పారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకఅనీ, అన్నీ మతాలు, కులాలు తెలంగాణ తల్లి ఒడిలో బిడ్డలేనని స్పష్టం చేశారు.

క్యూర్–ప్యూర్–రేర్ మోడల్

"తెలంగాణ రైజింగ్ -- 2047" విజన్ డాక్యుమెంట్లో క్యూర్–ప్యూర్–రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి అభివృద్ధిలో మూడంచెల వ్యూహాన్ని అనుసరిస్తున్నామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడి వాటిని పునరుద్ధరించే బాధ్యతను హైడ్రాకు అప్పగించామని తెలిపారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైల్‌ను కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చామని తెలిపారు. మెట్రో ఫేజ్2లో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించే ప్రతిపాదనలతో తయారు చేసిన డీపీఆర్ ను కేంద్రానికి సమర్పించామని చెప్పారు.

మూసీ పునరుజ్జీవనం

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం ఫేజ్–1 ప్రాజెక్టు కింద పనులు చేస్తామని తెలిపారు. మూసీ ప్రాజెక్టులో భాగంగానే గోదావరి ఫేజ్ –2, ఫేజ్–3 పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2.5 టీఎంసీల గోదావరి జలాలను మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తరలిస్తామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ పరివాహకాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నామనీ, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజనల్ కనెక్టివిటీ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. నాస్కామ్ జీసీసీ ల్యాండ్ స్కేప్ రిపోర్ట్ 2026 ప్రకారం దేశంలో కొత్తగా ఏర్పాటైన బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో 50 శాతం హైదరాబాద్‌ను ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా మూడు లక్ష?ల ఉద్యోగాలు దక్కబోతున్నాయన్నారు. 2030 నాటికి తెలంగాణ టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యమని తెలిపారు. దీంతో ఐదు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సకల పంటల క్షత్రంగా తీర్చిదిద్దండి

తెలంగాణలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని సీఎం చెప్పారు. పంటల మార్పిడి ద్వారా తెలంగాణను సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దాలని రైతులకు పిలుపునిచ్చారు. రూ.20,616 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి 25 లక్ష?ల మంది రైతులను రుణ విముక్తులను చేశామనీ, ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే సౌరశక్తితో నడిచే పంప్ సెట్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి రూ. 1,56,496 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పటివరకు 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు రూ.11 వేల 903 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అన్నదాతకు నష్టం రావద్దని దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. యాసంగి సీజన్‌లో దేశంలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం చెప్పారు. మొక్కజొన్నల కొనుగోళ్లకు సుమారు రూ. 4, 275 కోట్లు, జొన్న కొనుగోళ్లకు రూ.1,154 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు.

విద్యపై ఫోకస్

రెండున్నరేండ్లలో 67,763 పోస్టులను భర్తీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలలో టీజీపీఎస్‌సీ ద్వారా ఇంజినీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. పేదరికం పోవాలన్నా, కుల, మత అంతరాలు తగ్గాలన్నా విద్యయే కీలకమని నొక్కి చెప్పారు. ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందిందని గుర్తుచేశారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా 838 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం ఆనందంగా ఉ ందని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తామనీ. మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరించబోతున్నామన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఏపీ ఉప ముఖ్య మంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు అయింది. దివంగత గద్దర్ పట్ల అనుచితంగా, పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలు మాట్లాడారని బుధవారం నాడు మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్.బి. నగర్ పోలీస్ స్టేషన్‌లో ఒక అధికారిక ఫిర్యాదు దాఖలైంది. ఈ ఫిర్యాదును న్యాయవాదులు ఫణీంద్ర భార్గవ్, రవికుమార్ వోడి అరపు దాఖలు చేశారు. 'దివంగత విప్లవ గాయకుడు తనను సంప్రదించి కారు కావాలని కోరారని, దానికి ప్రతిఫలంగా తాను ఆయనకు కారును బహూకరించానని పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యపై న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆ వ్యాఖ్యను పూర్తిగా "అసత్యం, కల్పితం, పరువు నష్టం కలిగిస్తున్నాయని, దళిత సమాజం, తెలంగాణ ఉద్యమ అభిమానుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నమే ఇదని ఫిర్యాదుదారులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వెన్నెల కౌంటర్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై గద్దర్ కుమార్తె వెన్నెల స్పందించారు. పవన్ వ్యాఖ్యలను ఆమె ఖండించారు. తెలంగాణ గడ్డ నిన్న మా అయ్యల జాగీరే. తెలంగాణ గడ్డ ఈరోజు మా జాగీరు. రేపు మా బిడ్డల జాగీరు. తెలంగాణ గడ్డ ముమ్మాటికీ మా జాగీరే. పైసలు పంచితేనో, లాబీలు చేస్తేనో తెలంగాణ రాలేదు. తెలంగాణ ఉద్యమం ఆత్మ గౌరవ పోరాటం" అని వెన్నెల పేర్కొన్నారు. "ఉద్యమంలో ప్రాణాలు తీసుకున్నాం కానీ ఎవర్ని ఒక్క మాట కూడా అనలేదు. త్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అన్నందుకు చాలా మందిని ఎన్‌కౌంటర్ చేశారు. ఉద్యమంలో చాలా మంది తల్లులు తమ బిడ్డల్ని కోల్పోయారు" అని వెన్నెల అన్నారు.

## పండు మాస్టర్‌కు రోడ్డు ప్రమాదం.. తీవ్ర గాయాలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలుగు టీవీ పరిశ్రమలో తనకంటూ మంచి పేరును సంపాదించుకున్న డాన్స్ మాస్టర్ పండు కారు ఊహించని ప్రమాదానికి గురైంది. విశాఖపట్నం జిల్లాలో అర్ధరాత్రి వేళ ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పండు తీవ్రంగా గాయపడ్డారు. ఆనందపురం మండలం లోడగల వారి పాలెం జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. హైవేపై అప్పటికే ఆగి ఉన్న రెండు వాహనాలను, అత్యంత వేగంగా వచ్చిన ఒక బొలెరో కోళ్ల వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో డాన్స్ మాస్టర్ పండుకు సంబంధించిన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతో పాటు వాహనంలో ఉన్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి వేళ డ్రైవర్ నిద్రమత్తు, అలాగే వాహనం అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద తీవ్రతను పరిశీలించి, ప్రమాదానికి గురైన మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## జూన్ 5న టెన్త్ సప్లిమెంటరీ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. జూన్ 05 నుంచి జూన్ 12 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్?ఎస్?సీ బోర్డు ప్రకటన విడుదల చేసింది. మొత్తం 93 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను విడుదల చేశారు. డిపార్ట్ మెంట్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ తెలిపారు. లేదంటే స్కూల్ హెడ్ మాస్టర్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చునని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకిలింగ్ ఎంతో దోహదం: అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్




డీఎఫ్ఓకు మొక్కను అందజేస్తున్న జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పర్యావరణ వారోత్సవాలల్లో భాగంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "శూన్య ఇంధనం – గరిష్ట ఆరోగ్యం" అనే నినాదంతో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో భారీ సైకిల్ ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సైకిల్ ర్యాలీ జిల్లా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ప్రారంభమై కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, నేతాజీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, ఇంధన పొదుపునకు సైకిల్ తొక్కడం ఎంతో మేలైన మార్గమని వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైకిల్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలని, రోజువారి సైక్లింగ్ అనేది అద్భుతమైన వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు. పర్యావరణ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే రాబోయే జూన్ 7 (ఆదివారం) "5K రన్" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రన్‌లో గెలుపొందిన విజేతలకు వరుసగా రూ. 5000, రూ. 3000, రూ. 2000 నగదు బహుమతులు ఉంటాయని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అంతకుముందు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మానవ హారం నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, ఎఫ్డీఓ అరవింద్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అవినాష్, అటవీ శాఖ సిబ్బంది, వివిధ క్రీడాకారులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి




అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ జూన్ 3, 2026: గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. బుధవారం ఆర్‌సెటీఐ మంచిర్యాల లో ఏర్పాటు చేసిన 14 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్‌సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఆర్‌సెటీఐ ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీకి సంబంధించిన సాంకేతిక అంశాలు, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యాపార నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఐక్యత ఉండాలి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఐక్యంగా ఉంటేనే సంఘ బలపేతంతో పాటు సమస్యలను సాధించుకోవచ్చని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. బుధవారం తాలూకా మున్నూరు కాపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... తను రాజకీయంలో వచ్చినప్పుడు మున్నూరు కాపు సంఘం ఎంతో సహకారం లభించింది అన్నారు. పార్టీ నుంచి టికెట్ రాకపోయినప్పటికీ తనకు అండగా ఉంటూ నా గెలుపునకు కృషి చేశారన్నారు. సంఘ భవనానికి సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.గౌరవ ముఖ్యమంత్రి , ఇన్చార్జ్ మంత్రి , జూపల్లి కృష్ణారావు సహకారంతో మున్నూరు కాపు సంఘానికి సంబంధించిన రెండు ఎకరాల భూమి వచ్చేటట్లుగా చేస్తానని తెలపడం జరిగింది.

# పారదర్శకంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి లక్కీ డ్రా పూర్తి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ 2026-27 విద్యా సంవత్సరానికి గానూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ నందు ఒకటవ తరగతిలో ఒక ఎస్సీ విద్యార్థి ప్రవేశం కొరకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా లో ఉట్నూర్ గ్రామానికి చెందిన కుమారి ముంజం శిరసందిత తండ్రి ముంజం వసంత్ రావు ఎంపికయ్యారు. అదనంగా వెయిటింగ్ లిస్ట్ 1, 2 స్థానాల కోసం వరుసగా మాస్టర్ జేరి ఆదర్శ్, కె.విజ్ఞాన్ విహారి లను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. సునీత కుమారి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ మున్సిపాలిటీలోని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అదిలాబాద్ పట్టణంలో ఈ బైకుల కొరకు దరఖాస్తు చేసుకున్న మైనార్టీ సోదరుల కొరకు అదిలాబాద్ పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్ తెలిపారు కమిషనర్ , మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ , కౌన్సిలర్ల ముందర లక్కీ డ్రా తీయడం జరిగింది.అదిలాబాదులో పట్టణంలోని 49 వార్డులకు కలిపి 747 అప్లికేషన్లు రాగా అందులో 65 రిజెక్ట్ కావడం జరిగింది. దానిలో 682 మందికి మొత్తం 67 నియోజకవర్గంలోనూ పట్టణంలో 27 మందికి అదిలాబాద్ మున్సిపాలిటీలో లక్కీ డ్రా తీయడం జరిగింది. రేపు మున్సిపల్ కార్యాలయంలో లక్కీలో గెలుపొందిన వారి యొక్క వివరాలు అతికించడం జరుగుతుంది. అని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేయడం జరిగింది. పారదర్శకంగా , వీడియోగ్రఫీ , మీడియా మిత్రుల సమక్షంలో లక్కీ డ్రా తీయడం జరిగింది. కాబట్టి దీనిలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఎవరైనా నేను ఇప్పిస్తా అని చెప్పి డబ్బులు అడిగినా ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్ మైనార్టీ కార్పొరేషన్ ఈడీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామ, వార్డుసభలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ నుండి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామా,వార్డు సభల నిర్వహణ, ఏర్పాట్లు, జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన గూగుల్ మీట్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపటి నుండి జూన్ 12 వరకు నిర్వహించ తలపెట్టిన 'గ్రామసభల'ను అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా జనగణన, భూభారతి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ టైమ్ మెంబర్‌షిప్ తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాబోయే వర్షాలు, వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, విరిగిన విద్యుత్ స్తంభాలను, వేలాడుతున్న ప్రమాదకర విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి, పాఠశాలల పునఃప్రారంభోత్సవం సందర్భంగా బడిబాట' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ రవి, డీఆర్డీఓ రవీందర్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, తదితర జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

## భద్రత ద్వారా మంజూరైన రూ.8 లక్షల ఆర్థిక సహాయ పత్రాల అందజేత

## జనవరి 5న గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ కుటుంబానికి సాయం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బాధిత కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 5న ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (35) గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గస్తులైన కానిస్టేబుల్‌కు భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు రాథోడ్ రష్మిక, రాథోడ్ తనిష్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాథోడ్ విలాస్ కుటుంబ సభ్యులైన భార్య జ్యోతి, అన్నయ్య కైలాష్‌లకు భద్రత పథకం ద్వారా మంజూరైన రూ. 8 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఇందులో భార్య జ్యోతికి రూ. 4 లక్షలు, పిల్లలు రాథోడ్ రష్మిక మరియు రాథోడ్ తనిష్‌ల పేర్లపై తలా రూ. 2 లక్షల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్లు చేయడం జరిగింది. కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ మరణం పోలీసు శాఖకు తీరని లోటని ఎస్పీ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని లబ్ధులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మార్కెట్లో ధాన్యం కొనుగోలు పూర్తి

అమృత్ తెలంగాణ : ఆలేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఎఫ్ పి ఓ, ధాన్యం కొనుగోలు పూర్తయిందని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఐనల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు తహసిల్దార్ వి ఆంజనేయులు వేరువేరుగా బుధవారం నవతెలంగాణతో మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు తాసిల్దార్ వి ఆంజనేయులు, మార్కెట్ సెక్రటరీ పద్మజ, డైరెక్టర్లతో కలిసి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు పూర్తయ్యేందుకు సమన్వయంతో పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలేరు, తుర్కపల్లి ,రాజాపేట, యాదగిరిగుట్ట, మోటకొండూరు , మండలాలల పరిధి 69 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించామని, కొన్ని సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తయిందని, మరికొన్ని సెంటర్లలో ధాన్యం కొనుగోలు సెంటర్లలో ప్యాడి క్లీనర్ , వేయింగ్, మ్యాచర్ మిషన్ లు,టార్ ఫాలింగ్ లకి ఎక్కడ లోటు లేకుండా చూసామని చెప్పారు. లారీల కొరత లేకుండా ప్రత్యేకంగా తహసిల్దారు, ఆలేరు మార్కెట్ను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ పని చేశారని అభినందించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగిందని తెలిపారు. దీనికి మార్కెట్ కమిటీ నుండి పూర్తి సహకారం అందించామన్నారు. ఇప్పటివరకు 431 మంది రైతులు మార్కెట్కు ధాన్యం తీసుకువచ్చారని, పూర్తిస్థాయిలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 80 లారీలు, 20 డీసీఎంల ద్వారా మిల్లర్లకు, 78,వేల 361బస్తాలు ఎగుమతి చేశామన్నారు. మొత్తం 31 ,344, 40 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకి తరలించడం జరిగిందన్నారు. మార్కెట్ వచ్చే చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు సహకరించిన మీడియా సోదరులకు అమాలి కార్మికులకు లారీ యజమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్మల్ పోలీసింగ్‌లో నారి శక్తి - డయల్ 100కి సత్వర స్పందన

## సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన

## రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ నాయకత్వంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న "నారి శక్తి" కార్యక్రమంలో భాగంగా ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణ స్పందన అందించి బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరించారు. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణం లో వచ్చిన డయల్ 100 కి తక్షణ స్పందన అందించి సమస్యను పరిష్కరించారు. వీటితో పాటు గ్రామాల్లోని ప్రజలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు, అంతేకాకుండా ప్రజలకు మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ ఘనంగా జన్మదిన వేడుకలు : వేడుకల్లో పాల్గొన్న గోధూర్ టీవీ ఫేమ్ గోపు లలిత,జర్నలిస్టులు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ : జూన్ 3 మెట్ పల్లి : టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదూరు టీవీ ఫోక్ ఛానెల్ ఫేం గోపు లలితమ్మ,జర్నలిస్ట్ లుపాల్గొన్నారు

# మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య







అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ జూన్ 3, 2026: బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మండల తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిపాదిత నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు, భూ లభ్యత, పర్యావరణ ప్రమాణాల అమలుపై చర్యలు చేపట్టాలని, పట్టణ పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, పాత డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్, భూ సంబంధిత అంశాలు, నిర్వహణ పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్‌లోని ఆక్రమణలను పరిశీలించి ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలను ఆక్రమణల నుండి విముక్తం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చట్టపరమైన చర్యలతో ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన బిల్లులు, గృహ నిర్మాణ పురోగతి, సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్‌ఓ bbb హోదాలో బెల్లంపల్లి తహసీల్దార్ అ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల సేవలు, ఓటరు జాబితా సంబంధిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల నిర్వహణ,దరఖాస్తుల nn B పరిష్కారం, ఎన్నికల విధుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది, ఎన్నికల పర్యవేక్షకులు, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎక్సైజ్ కార్యాలయంపై వచ్చిన కథనం అవాస్తవం

అమృత్ తెలంగాణ ఒక దినపత్రికలో బుధవారం రోజున"నిద్రపోతున్న వ్యవస్థ" శీర్షికతో ఆలేరు ఎక్సైజ్ కార్యాలయంపై ప్రచురితమైన కథనంలో పేర్కొన్న అంశాలు పూర్తిగా అవాస్తవమని ఆలేరు ఎక్సైజ్ శాఖ సి ఐ దీపిక స్పష్టం చేశారు.

కథనంలో ప్రచురించిన సిబ్బంది నిద్రపోతున్న ఫొటోకు ఆలేరు ఎక్సైజ్ కార్యాలయంతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎక్కడో ఇతర ప్రాంతంలో తీసిన చిత్రానికి ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ తో ఆలేరు ఎక్సైజ్ కార్యాలయానికి చెందినదిగా చూపిస్తూ ప్రచురించడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. పత్రికలో వచ్చిన ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నిద్రిస్తున్న గది కి.ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ బిల్డింగ్ కి ఎలాంటి పోలిక లేదన్నారు. ఈ కథనం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉందన్నారు.

ఆలేరు ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ,కార్యాలయానికి వచ్చే ప్రజల ఫిర్యాదులు,వినతులను స్వీకరించి తక్షణ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కార్యాలయం నిరంతరం పనిచేస్తోందన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి : రాజర్షిషా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ఓటర్ల వివరాల మ్యాపింగ్ అత్యంత కీలకమని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత జాబితాలో ఉన్న ఓటర్లందరూ, గతంలో (1-1-2002 నాటి) 'ఎస్ఐఆర్' జాబితాలో ఉన్న తమ వివరాలతో ప్రస్తుత వివరాలను తప్పనిసరిగా సరిపోల్చుకోవాలని సూచించారు. ఒకవేళ 2002 నాటి ఓటర్ల జాబితా అందుబాటులో లేకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఓటర్ల సౌకర్యార్థం ఆ పాత జాబితాను భారత ఎన్నికల సంఘం లేదా సీఈఓ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్లలో తమ వివరాలను సులభంగా వెతుక్కునే సదుపాయాన్ని కల్పించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన అధికారిక షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ.. జూన్ 15 నుండి జూన్ 24, 2026 వరకు మొదటి విడతగా ఓటర్ల జాబితా తయారీ, సిబ్బందికి శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత జూన్ 25 నుండి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తారని, ఇదే సమయంలో (జూలై 24 లోపు) పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని, దీనిపై అభ్యంతరాలు, క్లెయిములను తెలియజేయడానికి జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు గడువు ఉంటుందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను సెప్టెంబరు 28 లోపు పరిష్కరించి, అక్టోబరు 01, 2026న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని ప్రకటించారు. ఈ ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను పారదర్శకంగా విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ తరఫున బూత్ స్థాయి ప్రతినిధులను (ఏజెంట్లను) వెంటనే నియమించుకోవాలని, జూన్ 25 నుండి బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగే సమయంలో ఏజెంట్లు సహకరించాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటికి వచ్చినప్పుడు వారికి పూర్తి వివరాలు అందించి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, డి ఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షురాలు నలంద ప్రియా, మునిసిపల్ వైస్ చైర్మన్ రోహిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ పండుగలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ అక్షాన్ష యాదవ్



అమృత్ తెలంగాణ భువనగిరి మండలంలోని రాయిగిరి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గమ్మ పండుగ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి కరుణాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్ఐ అనిల్ కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పోలీసు అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంకినేని చూడమ్మా ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



అమృత్ తెలంగాణ సంకినేని హనుమంతరావు సతీమణి సంకినేని చూడమ్మా ఆశయాలను కొనసాగిస్తామని, ఆమె భౌతికంగా దూరమైనా ఆమె ఆశయాలు సీపీఐ(ఎం) కొనసాగిస్తుందని, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) నాయకుడు మాజీ ఉపసర్పంచి సంకినేని హనుమంతరావు సతీమణి అయిన సంకినేని చూడమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సంకినేని హనుమంతరావు ఒక ఉన్నతమైన కుటుంబంలో పుట్టినప్పటికీ నాడు భూస్వామ్య వ్యవస్థలో కార్మికులు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా చూసి, వారి బాగోగులను గూర్చి ఆలోచించిన మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తిగా తుంగతుర్తి ప్రజల మన్నలను పొందారని అన్నారు. సీపీఐ(ఎం)లో పనిచేస్తూ తుంగతుర్తి మండల కేంద్రంలో తాను ఒక సందర్భంలో గ్రామ ఉపసర్పంచ్ గా అన్ని వర్గాల ప్రజల మేలు కోసం ఈ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు ఆయన చేస్తున్న మంచి పనులకు అతని భార్య అయిన చూడమ్మా ప్రోత్సాహనిస్తూ పేద ప్రజలకు చేదోడు వాదోడుగా చేతనైనంత సహాయం చేస్తూ ప్రజల మన్నలను ఆమె పొందిందని అన్నారు. ఒక అగ్రకులంలో పుట్టినప్పటికీ పేద ప్రజల బాగుకోసం కృషి చేసే మనస్తత్వం గల మంచి మనిషి ఆమె మనకు దూరం అవడం బాధాకరమని ఆమె సేవలను కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం మీద నిలబడుతూ కమ్యూనిస్టు అభిమానిగా తాను కోరుకున్నట్లు ప్రజలందరూ సమానంగా ఉండాలని కులమత భేదాలు లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, గ్రామంలోని ప్రజల ఔన్నత్యం కోసం నిరంతరం తాపత్రయపడే వ్యక్తి మనకు దూరం అవడం బాధాకరమని, ఆమె భౌతికంగా లేకపోయినా ఆమెలో ఉన్న మంచితనాన్ని ప్రజల పట్ల ఉన్న మమకారాన్ని ఆమె ఆశయాలను ముందుకు తీసుక పోవుటకు సీపీఐ(ఎం) కృషి చేస్తుందని ఆయన అన్నారు. తదనంతరం పార్టీ నాయకత్వం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు, కందాల శంకర్ రెడ్డి, నాయకులు పల్లా సుదర్శన్, ఓరుగంటి అంతయ్య, ముత్తయ్య, ఎల్లయ్య, ఉప్పుల సోమయ్య, యాదగిరి, గుడిపాటి వెంకయ్య, చంద్రయ్య మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ పాల్గొన్నారు.

# భువనగిరి ఎంఈఓగా సి రంగరాజన్

అమృత్ తెలంగాణ భువనగిరి మండల విద్యాధికారిగా సి రంగరాజన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భువనగిరి మండల విద్యాధికారిగా సి రంగరాజన్ మాట్లాడుతూ మండల విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రమణ రావు ,ఉపాధ్యాయులు సయ్యద్ అలీ, కార్యాలయ సిబ్బంది బొల్లేపల్లి స్వామి,కొత్త మహేష్,కొండా మహేష్ ,సిఆర్ .పి లు మంగ పాండరి ,రవిప్రసాద్ పుష్పలత అన్నపూర్ణ ఝాన్సీ రాణి లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే తోట



అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు అన్నారు., ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వినిపించిన సమస్యలను ఓర్పుగా ఆలకించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తన క్యాంపు కార్యాలయానికి వచ్చి విన్నవించుకోవచ్చని, వీలైనంతవరకు ప్రజల సౌకర్యార్థం తాను ప్రజలను కలిసే పనిలోనే ఉన్నానని చెప్పారు .వారి సమస్యలే తన సమస్యలుగా భావించి పరిష్కార మార్గం చూపించడానికి ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. అదేవిధంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల్లోకి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవాలని అన్నారు. సమస్యలున్న వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం వెతకాలని మీ పరిధిలో లేని సమస్యలు ఉంటే తమ వరకు విన్నవించుకోవాలని స్థానిక నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి వచ్చిన వివిధ మండలాల లోని గ్రామాల ప్రజలను కలుసుకోవడం జరిగింది.

# సీఎం స్వనిధి పథకం పురోగతిపై సమీక్ష నిర్వహించిన ఎంపీ



అమృత్ తెలంగాణ: పార్లమెంట్‌లో జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సమావేశంలో పీఎం స్వనిధి పథకం అమలు పురోగతిని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. వీధి వ్యాపారుల జీవనోపాధి మెరుగుదల, ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ సాధికారత, ఆర్థిక కార్యకలాపాల ప్రోత్సాహంపై కమిటీ చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాల జారీ, డాక్యుమెంటేషన్ ఇబ్బందులు, అర్హులైన వీధి వ్యాపారుల గుర్తింపు, అలాగే క్రెడిట్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పథకం ప్రయోజనాలు ప్రతి అర్హులైన వీధి వ్యాపారికి సకాలంలో అందేలా విధానాలను సరళీకృతం చేయాలని ఆయన సూచించారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీశ రావు జన్మదిన వేడుకలు



అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందినబీఆర్ ఎస్ నాయకులు బాణాల పవన్ రావు గత కొన్నేల్లుగా యునైటెడ్ కింగ్డం లో వుంటున్నారు. బుధవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు జన్మదిన సందర్భంగా నాగార్జునసాగర్ బీఆర్ఎస్వీ,బాణల పవన్ రావు ఆధ్వర్యంలో యుకేలోని ప్రెస్టన్ లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగాఎన్నారై బీఆర్ఎస్ యూకే నాయకులు బాణాల పవన్ రావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావు ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. ఎప్పటికప్పుడు మమ్మల్ని ప్రోత్సహిస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న తెలంగాణ ప్రజా నాయుకుడు హరీష్ రావు అని తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ బీఆర్ఎస్వీనాయకులు శివసాయి ,మహేందర్ ,వరుణ్ ,హరికృష్ణ, పవన్,అక్షయ్,రవి,ఉమాకాంత్,సమర సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ఏసీబీ సోదాలు



అమృత్ తెలంగాణ:సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.సస్పెన్షన్‌లో ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు సంబంధించిన కుటుంబ సభ్యుల ఆస్తులపై విచారణలో భాగంగా ఆయన మామ, రిటైర్డ్ పోలీస్ అధికారి దుగ్యాల రాజేశ్వరరావు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ... ప్రస్తుతం ఇంటిలో ఎవరు లేరని తాళం వేసి ఉండడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టలేకపోయామని తదుపరి విచారణ జరుగనున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట ఏసీబీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు




అమృత్ తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు అన్ని గ్రామాలలో బుధవారం జన్మదిన వేడుకలను ఘనంగా చేశారు ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెలేటి రాధాకృష్ణ శర్మ, మండల పార్టీ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, వైస్ ఎంపిపి కిసరి పాపయ్య, నాయకమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చెశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకమ్మ దేవుడి ఆశీస్సులు హరీష్ రావు గారికి ఎల్లప్పుడూ ఉండాలని మండల ప్రజల పక్షాన ఆకాంక్షించారు. హరీష్ రావు ప్రత్యేక సహకారంతోనే మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెశాడని కొనియాడారు. దేవుని ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్ల ప్రజా జీవితంలో సంతోషంగా సాగాలని కోరుకున్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు ఆవులు మృత్యువాత

అమృత్ తెలంగాణ మండలంలోని బోర్నపల్లి గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా కడెం మండలం పెరికపల్లి గ్రామానికి చెందిన రైతు బొడ్డు సత్తన్న తనకు చెందిన రెండు ఆవులను బోర్నపల్లి శివారులోని పొలం వద్ద కట్టి ఉంచాడు. అయితే ఆవులు తాళ్లు తెంపుకొని సమీపంలోని 11 కేవీ విద్యుత్ లైన్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత చెందినట్లు రైతు తెలిపాడు. ఒకేసారి రెండు ఆవులు మృత్యువాత చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. పాడి పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబానికి ఈ ఘటన ఆర్థికంగా కూడా తీవ్ర నష్టాన్ని కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?

రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్



చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.






అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com